بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ        نَحۡمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ        وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 23.10.2015 (Telugu)

**మీ జమాఅత్ ప్రపంచములో అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న సంస్థ అని ఒక పాత్రికేయుడు నాతో అనెను. ఒక అంతర్జాతీయ సంస్థగా చూచినచో నిశ్చయముగా అహ్మదియ్యా జమాఅత్ అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న జమాఅత్ అని నేనంటిని. ఇప్పడీ విషయమును ఇతరులు కూడ నమ్ముచున్నారు. ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రొత్తగా బైఅత్ చేసిన వ్యక్తుల మధ్య కూర్చొని యుండగా ప్రేమపూర్వకంగా వారితో ఇట్లనిరి. మీరు చాలా అదృష్టవంతులు. పెద్ద పెద్ద మౌల్వీలకు అల్లాహ్ తాలా తలుపులను మూసివేసి, మీ కొరకు తెరిసెను.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 23.10.2015 తేదీన మస్జిద్ బైతుల్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

ప్రతి ప్రయాణములో అల్లాహ్ తాలా తన సహాయ, శక్తి సంకేతములను చూపుచున్నాడు. కొద్ది రోజుల క్రితం నేను హాలేండ్, జర్మనిలో పర్యటించియుంటిని. మన కేంద్రమున్న నన్స్పీట్ ప్రాంత ఒక పార్లమెంట్ సభ్యునితో 2,3 సం॥ల క్రితం జమాఅత్ పరిచయమైనది. హాలేండ్‌లోని ఒక సభలో వారు నన్ను కలిసియుండిరి. అల్లాహ్ తాలా వారి ద్వారా హాలేండ్ పార్లమెంట్ హాల్‌లో ఒక వేడుకను నిర్వహించే అవకాశము కల్పించెను. హాలేండ్ జమాఅత్ స్థితిని దృష్టియందుంచుకొన్నచో అల్లాహ్ తాలా అనుగ్రహముతో నా దృష్టిలో చాలా మంచి వేడుక జరిగినది.

ఈ వేడుకలో 89 మంది మేధావులు పాల్గొన్నారు. వీరిలో డచ్ పార్లమెంట్ సభ్యులతో పాటు స్పెయిన్, స్వీడన్, ఐర్ల్యాండ్, క్రోషియా, మోంటి నెగ్రో, అల్బానియా, ఫ్రాన్స్, స్విట్జర్ల్యాండ్, బెల్జియమ్, జర్మనీ, ఇండియా, ఫిల్పాయిన్, డెన్మార్క్, సైప్రస్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ దూతలు, ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రతినిధులు కూడ యున్నారు. హాలేండ్ జమాఅత్ వేసిన అడుగు అనగా సత్సంబంధములు, పత్రికలతో సంప్రదింపులు, మీడియాతో సంప్రదింపులు ఇక ముందు కూడ వీటిని మరింత పెంచుతారని, ఇప్పటికి చేసిన కార్యమును అంతిమముగా భావించరని నేను ఆశించుచున్నాను. పార్లమెంట్ హౌజ్‌లో జరిగిన వేడుకలో ఇస్లాం బోధన, ప్రస్తుత పరిస్థితుల గురించి విషయములను నేను 18, 20 ని॥లు ప్రస్తావించితిని. ఈ కార్యక్రమములో పాల్గొనిన అతిథులు, కార్యక్రమమును వినిన ఇతరులపై ఇస్లాం బోధన గురించి మంచి ప్రభావము పడినది.

అల్లాహ్ తాలా కార్యమైనందున హృదయములను ఆవహించి ప్రభావితము చేయును. మానవ ప్రయత్నములు ఏమి చేయలేవు. ఈ కార్యక్రమ నిర్వహణ స్వయముగా అల్లాహ్ తాలా ప్రత్యేక అనుగ్రహము. ఒకరి ప్రయత్నము, జమాఅత్ ప్రయత్నము లేదా మరో వ్యక్తి ప్రయత్నముతో జరిగినదని హాలేండ్ జమాఅత్ భావించినచో పొరపాటగును. ఇదెలా జరిగినదో మాకు అర్థం కాలేదని ప్రతి ఒక్కరు అందురని నా అభిప్రాయం. ఈ వేడుకను నిర్వహించిన పార్లమెంట్ సభ్యునితో ఇతర పార్లమెంట్ సభ్యులు నీవెలా ఈ వేడుకను నిర్వహించితివని అడిగిరి. ఇంత చిన్న జమాఅత్ పార్లమెంట్ హౌజ్‌లో ఈ వేడుకను ఎలా నిర్వహించగిలిగినదని ఇతరుల దృష్టిలో కూడ చాలా కష్టమైనదిగా యుండెను. హాజరీ కోణంలో, ప్రస్తావించబడిన అంశము పరంగా ఈ వేడుక నా అంచనా కంటే చాలా విజయవంతమైనదని ఈ పార్లమెంట్ సభ్యులు అభిప్రాయపడిరి. ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ తమ సందేశమును చాలా ప్రభావిత రూపంలో ఇచ్చినందున ఇప్పుడు దీని గొప్ప ఫలితములు వెలువడును. ఇస్లాం శాంతియుత ముఖమును చూడవలసిన హక్కు హాలేండ్ ప్రజలకు గలదు. వీరికీ సందేశము అవసరమున్నది. ఖలీఫతుల్

మసీహ్‌తో పార్లమెంట్ ఈ వేడుక మొదటి అడుగు. ఇక ముందు మేము ఇటువంటి మరిన్ని కార్యక్రమములను నిర్వహింతుము. ఇస్లాం నిజమైన బోధన ముఖమును చూపినందుకు ఇతర గౌ॥ అతిథులు కృతజ్ఞతలు తెలిపిరి. హాలేండ్ మాజీ రక్షణ మంత్రి కూడ ఈ వేడుకలో పాల్గొనిరి. వేడుక తరువాత కూడ నా వద్ద చాలా సమయము వరకు కూర్చొని మాట్లాడిరి. వారు తమ అభిప్రాయములను వ్యక్తపరచుచు ఇట్లనిరి. మీ సందేశముతో ఇస్లాం నిజమైన ముఖము చూచుటకు అవకాశము లభించినది. ప్రజల హృదయము నుండి ఇస్లాం భయము తొలగిపోవుటకు మీరు పదే పదే హాలేండ్ రావలెనని నా కోరిక. పార్లమెంట్ కమిటీ ప్రశ్నలకు మీరిచ్చిన సమాధానములు సదభిప్రాయము గల ప్రతి వ్యక్తి కనులు తెరిపించుటకు సరిపోవును.

ఈ వేడుకలో స్పెయిన్ అంబాసిడర్ కూడ వచ్చియుండిరి. వారిట్లనిరి. ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ అభిప్రాయ స్వేచ్ఛ, సహనము, ఇతర ధర్మముల గౌరవము వంటి సున్నితమైన ప్రశ్నలకు ఇచ్చిన సమాధానములు చాలా చక్కగా యున్నవి. మత స్వాతంత్రము, సోదరభావము గురించి ఉపన్యాసములో తెలిపిన ఇస్లాం బోధన మనసుకు అతుక్కుపోవును. మతము మధ్య సామరస్యము, ప్రపంచ శాంతి కొరకు ఈ విలువను పాటించుట ఎంతో అవసరమైనందున నేను వారిని సమర్థించుచున్నాను.

స్పెయిన్ పార్లమెంట్ సభ్యులు ఇట్లనిరి. మానవత్వము కొరకు శాంతి, స్వాతంత్రము, ప్రాణులందరిని సృష్టించిన దేవునితో ప్రేమ గూర్చి ఆసక్తికర సందేశమును విని సంతోషము కలిగినది. ఎందుకనగా నేడు ప్రపంచములో యుద్ధము, మతము పేరున చేయబడుచున్న దౌర్జన్యములు రోజు రోజుకు పెరుగుచున్నవి. ఇటువంటి శాంతి సందేశము పట్ల మనము కృతజ్ఞులుగా యుండవలెను. శాంతిని ఆశించు, ధర్మమును పాటించువారు నేడు ఏకము కావలెను. మన మధ్య విరుద్ధమైన విషయముల గురించి పట్టుబట్టే బదులు మన మధ్య సమానమైన విషయముల వైపు మనము దృష్టి సారించవలెను.

మోంటినెగ్రో నుండి కూడ ముగ్గురు వ్యక్తులు వచ్చిరి. జాతీయ పార్లమెంట్ సభ్యులైన ఒకరు ఇట్లనిరి. ఈ వేడుక జమాఅత్ కొరకు ఒక గొప్ప విజయము. వారి ఇమామ్ ఇస్లాం నిజమైన బోధనను గొప్ప స్థాయిలో ప్రవేశపెట్టిరి. హాలేండ్ పార్లమెంట్ సభ్యుల ప్రశ్నలు క్రూరమైనవి. అయినను వారు నిదర్శనములతో, సత్యములతో కూడిన సమాధానములిచ్చిరి. ఆత్మ స్థైర్యము, నిదర్శమునతో ఇమామ్ జమాఅత్ యాట్లాడుతారని ఈ విషయము స్పష్టము చేయును. ప్రమాదకరమైన నేటి సమాజములో ఇటువంటి వేడుకల అవసరము ఎంతో గలదు.

మానవ హక్కుల రక్షణ సమితి ఇద్దరు సభ్యురాల్లు అక్కడ యుండిరి. పార్లమెంట్‌లో ఇచ్చిన ఈ సందేశమును మొత్తం పాలసీ మేకర్స్‌ల వరకు అందించాలని అనిరి. క్రోషియా నుండి అధికార పార్టి ఒక పార్లమెంట్ సభ్యులు వచ్చిరి. వారిట్లనిరి. ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ ఎంతో స్పష్టముగా, ప్రభావిత రూపంలో ఇస్లాం బోధనలను ప్రస్తావించిరి. ప్రపంచములో శాంతి స్థాపన కొరకు ఇస్లాం బోధన చాలా ప్రభావితమగును. ముస్లిములందరు ఈ బోధనలను సహృదయముతో పాటించినచో ప్రపంచములో శాంతి ఏర్పడును. అభిప్రాయ స్వేచ్ఛ గురించి ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ స్పష్టమైన వైఖరిని తెలిపిరి. అది ఎంతో ప్రభావితమైనది. ప్రత్యేకముగా హెూలోకాస్ట్ గురించి పలు దేశములలో యున్న ఆంక్షల పట్ల వారి వైఖరిని బలపరచెను. పాకిస్తాన్‌లో అహ్మదీయులపై హింస జరిగినను అహ్మదియ్య జమాఅత్ అధినేత నేరుగా పాకిస్తాన్‌ను విమర్శించలేదు. నిజమైన ఇస్లాం బోధనను ముస్లిములు పాటించాలని వారెంతో ప్రభావితముగా ఆదేశించిరి. ఆయుధాలపై ఆంక్షలు, నిధులు అందజేతను నిలిపివేయాలను అభిప్రాయము ఎంతో వాస్తవమైనది. ప్రపంచములోని శక్తివంతమైన దేశములు ఈ విషయములను చిత్తశుద్ధితో, నిజాయితితో పాటించినచో ప్రపంచము శాంతి వైపు వచ్చును.

స్వీడన్ నుండి వచ్చిన పార్లమెంట్ సభ్యులు ఇట్లనిరి. ఉపన్యాసము ఎంతో బాగుండెను. ప్రభావము చేసెను. ధార్మిక నాయకులైనందున అధికారము గల ప్రపంచ నాయకులను కుదిపివేసిరి. ఉపన్యాసములో సత్యము యుండెను. స్వలాభమేమి లేకుండెను. శాంతి, న్యాయము, సహనము, ప్రేమ, సోదరభావము గురించి ఇమామ్ జమాఅత్ ఎంతో సులభమైన రీతిలో శ్రద్ధ కలిగించుచు ప్రపంచమునకు సందేశమందించిరి.

బౌద్ధ మతము, ఇస్లాం ఇతర ధర్మముల నిపుణులైన ఆమ్‌స్టర్‌డ్యామ్ విశ్వవిద్యాలయ ప్రొ॥ తమ అభిప్రాయములను తెలుపుచు ఇట్లనిరి. ఇస్లాం శాంతియుత బోధనను ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ ఎంత స్పష్టముగా తెలిపిరనగా మా మతసామరస్య సభలలో వారు పాల్గొనుట తప్పనిసరి అని నేను భావించుచున్నాను.

ఇస్లాం నిజమైన, స్వచ్ఛమైన ముఖము మాకు తెలియుటకు మా వేడుకలలో జమాఅత్ తప్పక పాల్గొనవలెను.

హాలేండ్‌లో నేనున్న 4,5 రోజులలో ప్రతి రోజు ఏదేని ఒక పత్రిక, టి.వి. ప్రతినిధులు వచ్చి ఇంటర్‌వ్యూ తీసుకున్నారు. చాలా సమయము వరకు వారితో మాట్లాడినాను. 30,35,40 ని॥ వరకు కూడ ఇంటర్‌వ్యూ కొనసాగెను. అందులో వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రటకన స్థాయి, ఇస్లాం బోధన, ప్రపంచ శాంతి, ఖిలాఫత్ మొ॥ అంశములు తెలిపితిని. సంక్షిప్తముగా చెప్పినచో మొదటి ప్రయత్నములోనే హాలేండ్‌లో ఈ సారి 8 మిలియన్ ప్రజల వరకు సందేశమందినది.

హాలేండ్‌లో జమాఅత్ హాలేండ్ రెండవ మస్జిద్ శంకుస్థాపన చేయు అనుగ్రహము లభించినది. అల్లాహ్ తాలా దీని నిర్మాణమును త్వరగా పూర్తి చేయుగాక! 60 సం॥ తరువాత అక్కడి జమాఅత్ అధికారికంగా మస్జిద్ నిర్మించుచున్నది. కేంద్రములున్నవి. ఒకట్రెండు కేంద్రములను తీసుకున్నారు. కాని అధికారికంగా మస్జిద్ లేకుండెను. ప్రస్తుతము మస్జిద్ చాలా అవసరముండెను. శంకుస్థాపన వేడుకలో పాల్గొన్న అతిథుల సంఖ్య 102. అల్‌మేరె నగరములో మస్జిద్ నిర్మంచబడుచున్నది. అక్కడి మేయర్, న్యాయమూర్తులు, న్యాయవాదులు, వైద్యులు, అర్కిటెక్ట్స్, ధార్మిక నాయకులు అనగా జీవితములోని వివిధ విభాగములకు చెందిన అతిథులు పాల్గొన్నారు. వీరే కాక గత వేడుకలో పాల్గొన్న అల్బానియా, మోంటినెగ్రో, క్రోషియా, స్వీడన్, స్పెయిన్, స్విట్జర్‌ల్యాండ్ అతిథులు కూడ పాల్గొనిరి.

అల్‌మేరె మేయర్ గారు తమ అభిప్రాయమును తెలుపుచు ఇట్లనిరి. మీ విషయములను విని నేను చాలా ప్రభావితమైనాను. మీరిచ్చిన సందేశము శాంతియుత వాతావరణము నెలకొల్పుటకు చాలా ఉపయోగపడును. మనమందరము కలిసి దీనికి కార్యరూపమిచ్చుటకు ప్రయత్నించవలసిన అవసరమున్నది. మస్జిద్ ద్వారా ఈ శాంతియుత సందేశము తప్పక వ్యాపించునని మేము ఆశించుచున్నాము.

ఈ సందేశము అన్ని వర్గములకు ఒక కార్యరూపం అని అక్కడి లోకల్ కౌన్సిల్ సభ్యులనిరి.

నేష్నల్ ముస్లిమ్ రేడియో పేరున అక్కడ ఒక ముస్లిం రేడియో కూడ ప్రసారమగుచున్నది. మస్జిద్ శంకుస్థాపన రోజున నేష్నల్ ముస్లిమ్ రేడియో నాలుగున్నర ని॥ల నివేదికను అల్‌మేరెలో మస్జిద్ శంకుస్థాపన గురించి ప్రసారము చేసెను. ఇందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వితీయ అవతరణ గురించి తెలిపిరి. మసీహ్ మౌవూద్ ఖలీఫ అని, అల్‌మేరెలో మస్జిద్ శంకుస్థాపన కొరకు వచ్చినారని నా గురించి కూడ చెప్పినారు. శంకుస్థాపన సందర్భమున చేసిన ఉపన్యాసములోని కొన్ని పంక్తులను కూడ వినిపించిరి.

అనంతరం జర్మనీలో 2 మస్జిదుల శంకుస్థాపన చేసినాను. నగర గౌ॥ పౌరులు, విద్యావంతులు అక్కడికి కూడ వచ్చిరి. ఇక్కడ కూడ మంచి వేడుకలు జరిగినవి. జమాఅత్ పరిచయం అక్కడ మరింత పెరిగినది. హాలేండ్ నుండి జర్మనీ వెళ్లుచున్నప్పుడు నూర్‌ధారన్‌లో మస్జిద్‌నకు శంకుస్థాపన చేసినాను. అక్కడ ఒక టి.వి. చానల్ ఇంటర్‌వ్యూ తీసుకొని ప్రసారము చేసెను. అక్కడికి వచ్చిన ఒక మాజీ మేయర్ గారిట్లనిరి. ఈ ఆదివారము చర్చికి పోవలసిన అవసరం లేదని నేను నా మిత్రులకు చెప్పినాను. ఎందుకనగా మనకు కావలసిన విషయములు వీరి ఖలీఫా చెప్పినారు. ఈ విధముగా కూడ కొందరు తమ అభిప్రాయములను తెలుపుదురు. అల్లాహ్ తాలా నిజజీవితములో కూడ వారి కనులు తెరుచుగాక! వాస్తవముగా ఇస్లాం బోధనను అర్థము చేసుకొని స్వీకరించు వారగుదురు గాక! ఒక జర్మన్ స్త్రీ ఇట్లనిరి. వాస్తవముగా ఇది చాలా మంచి వేడుక. నాకు ఇస్లాం గురించి ఎక్కువ తెలియదు. కాని నేడు ఖలీఫతుల్ మసీహ్ చెప్పినందున నాకు మంచిగా అర్థమైనది.

మరో జర్మన్ వ్యక్తి ఇట్లనిరి. నేను ధార్మికంగా కేథలిక్‌ను. నేడు నేను మరో అందమైన ధర్మము ఇస్లాం గురించి తెలుసుకున్నాను. ఖలీఫా ఉపన్యాసము వలన ఇస్లాం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి నాలో పెరిగినది. వారు మాకు ఇస్లాం వాస్తవమును తెలిపినారు. ప్రేమ, సామరస్యము, శాంతి ఇస్లాం పునాదులని నాకు తెలిసినది. ఇస్లాం పౌరుగు వారి హక్కులను నొక్కిచెప్పునను వారి విషయము చాలా నచ్చినది. మరో జర్మన్ మహిళ ఇట్లనిరి. నేను ధార్మికురాలిని కాదు. ఏ ధర్మమును నేను విశ్వసించను. ప్రపంచములో ఒక ఖలీఫా ఉన్నారను విషయము కూడ నాకు తెలియదు. కాని నేడు నేను ఆ ఖలీఫాను చూచితిని, వింటిని. కనుక ఇస్లాం గురించి సదభిప్రాయముతో వెళ్లుచున్నాను. మస్జిద్ కేవలము ప్రార్థన కొరకే కాదు, ప్రజల సేవ కొరకు కూడ అని నేడు నేను నేర్చుకున్నాను. మస్జిద్‌లో పౌరుగువారి హక్కులను చెల్లింతురని కూడ తెలుసుకున్నాను. మస్జిద్ శాంతిని వ్యాపించు స్థలమని నాకు తెలిసినది. ఒక వ్యక్తికి ఇస్లాం గురించి కాగల ప్రశ్నలు, భయము నేడు ఇమామ్ జమాఅత్ ఉపన్యాసముతో

దూరమైనవి. ఇంకో జర్మన్ మహిళ పాల్గొని తమ అభిప్రాయములను ఇట్లు వెళ్లడించిరి. మీ వ్యవస్థలోని ప్రతి వ్యక్తి చాలా శిక్షణపొందినట్లున్నారు. ఇటువంటి అభిప్రాయములు కూడ మనము శిక్షణపొందినవారిగా సదా కనిపించాలని మన దృష్టిని కలిగించుటకు ఉపయోగపడవలెను. తాత్కాలిక సందర్భములలోనే కాక శాశ్వతముగా మనలో మార్పు కలిగించుకోవలెను. స్వాతంత్రము పేరున పిల్లలకు ఈ బోధన అందించుచున్నారని ప్రజలు భావింతురు. ఇక్కడ నివసించేవారు స్వయముగా ఈ విషయముల వలన వ్యాకులతతో యున్నారు. వీరి ప్రతి విషయము నిజమైనది కాదని మన ప్రతి కుటుంబములోని పిల్లలకు బోధించవలసిన అవసరమున్నది. మీరు ఇస్లామీయ విలువలను గమనించుచు, పాటించుట అనివార్యము.

ఇదే విధముగా మరో దంపతులు అక్కడ కూర్చొనియుండిరి. అక్కడ ఒక అహ్మదీయునితో ముసుగు గురించి సంబాషణ మొదలయ్యెను. పురుషులు మాత్రమే యున్నారు స్త్రీలెందుకు లేరు, స్త్రీల కొరకు వేరే ఏర్పాట్లు ఎందుకున్నవి అని అడిగిరి. వారు నా ఉపన్యాసము వినిరి. వారికి ముసుగు గురించి గల కారణము తెలుపబడెను. అప్పుడు వారిట్లనిరి. పశ్చిమములో స్త్రీ స్వాతంత్రము కేవలము పైపైనే గలదు. ఇది నిజమైన స్వాతంత్రము కాదు. మీరు ముసుగు భావమును ఇప్పుడు తెలిపినందున ఇందులోనే స్త్రీ గౌరవము గలదని మాకు అర్థమైనది. ఇతరులకు ఇస్లాం బోధన అర్థమగుచున్నది. కనుక ముసుగు గురించి మన స్త్రీలకు కొన్ని సార్లు కలిగే అనుమానములు కలుగకూడదు. వారి ఆత్మ స్థైర్యము పెరగవలెను. ఎటువంటి అనుమానము, సందేహము కలుగకూడదు.

హుజూర్ ఇంకా అనేక అతిథుల విశ్వాసపూరిత అభిప్రాయములను తెలిపిన తరువాత ఇట్లనిరి. జామిఅ అహ్మదియ్య జర్మని ప్రథమ తరగతి (విద్యార్థులు) తమ ఏడు సం॥ల కోర్సును పూర్తి చేసి, ఈ సం॥ ఉత్తీర్ణులైరి. 16 ముబల్లిఘీన్లు సిద్ధమైనారు. వారి వార్షిక కాన్వొకేషన్ కూడ యుండెను. జర్మని పర్యటన అసలు ఉద్దేశము ఇదే. బైతుస్సుబూహ్ చిన్న భవనములో కొన్ని గదులలో 2008 సం॥లో జామిఅ ప్రారంభమయ్యెను. అన్ని వసతులు గల జామిఅ భవనమును వారిప్పుడు అల్లాహ్ తాలా అనుగ్రహముతో నిర్మించుకున్నారు.

ఖుబ్బా జుమా చివరలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) కుమారుడు మిర్జా అజ్హర్ అహ్మద్ గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని హుజూర్ ప్రకటించిరి. వారి సద్గుణములను ప్రస్తావించిరి. వీరు 14 అక్టోబర్ 2015 తేదీన మృతి చెందిరి. వారి ఖుత్బా నికాహ్‌లో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. నేడు నేను నా కుమారుడైన అజ్హర్ అహ్మద్ నికాహ్ చదివించుటకు నిలబడ్డాను. స్వర్గీయ ఖాన్ సయీద్ అహ్మద్ ఖాన్ గారి కుమార్తె ఖైసరహ్ ఖానమ్‌తో వీరి వివాహము నిశ్చయించనైనది. తమ చరిత్రను గుర్తు పెట్టుకోవడంలో మన జమాఅత్ చాలా అలసత్వము వహించుచునన్నది. మన జమాఅత్ అలసత్వము వహించుచున్నంత మరో జాతి వహించడం లేదు కావచ్చును. క్రైస్తవులు తమ చరిత్రను గుర్తు పెట్టుకోవడంలో ఇంత అలసత్వము వహించలేదు. ముస్లిములు కూడ సహాబా రిజ్వానుల్లాహ్ అలైహిమ్ జీవితములను ఎంత వివరముగా తెలిపిరనగా ఈ అంశమున వేల పుటలలో పుస్తకములు గలవు. మన జమాఅత్ విద్యా కాలములో పుట్టినను తమ చరిత్రను గుర్తు పెట్టుకోవడంలో చాలా నిర్లక్షము వహించుచున్నది. హుజూర్ ఇట్లనిరి. ఇంతకు ముందు కూడ సూచించితిని. ఇప్పుడు కూడ సూచించుచన్నాను, తమ చరిత్రను, తమ వంశ చరిత్రను గుర్తుంచుకొనుటకు ప్రయత్నించుము. అనుచరుల ప్రస్తావన జరగవలెను. వారి గురించి వ్రాయవలెను. దీని చరిత్ర వల్లనే నేను దీని కొంత భాగమును ప్రస్తావించినాను. వారి భార్య కొన్ని సం॥ల క్రితం మృతి చెందిరి. అప్పుడు కూడ నేను ప్రస్తావించినాను. అల్లాహ్ తాలా వారితో కరుణ, క్షమాగుణముగా వ్యవహరించుగాక! తమ సన్నిహితులలో స్థానము కలిగించుగాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................